01 page 14_01 page 14.qxd 13-07-2026 PM 11:20 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
14 జూలై 2026 మంగళవారం పేజీలు 4

# ఎల్ ని నోతో వర్షాభావం.. రైతులు పంట బీమా చేయించుకోండి

: పంట బీమాతో నష్టాల నుంచి రక్షణ

కర్నూలు, జూలై 13, ప్రభాతవార్త :



రైతులు నష్టపోకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది అనావృష్టి పరిస్థితులు నెలకొనే అవకాశం ఉండటంతో జిల్లాలో పంట దిగుబడులు తగ్గే అవకాశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో రైతులు స్వచ్ఛందంగా పంట బీమా ప్రీమియంలు చెల్లించి ఆర్థిక రక్షణ పొందాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 1.54 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరిగిందని కలెక్టర్ తెలిపారు. పత్తి పంటకు ఎకరాకు రూ.2,000 ప్రీమియం చెల్లిస్తే సుమారు రూ.40 వేల వరకు బీమా రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే వేరుశనగ పంటకు ఎకరాకు రూ.566 ప్రీమియంతో సుమారు రూ.28 వేల వరకు, ఉల్లి పంటకు ఎకరాకు రూ.90 ప్రీమియంతో సుమారు రూ.45 వేల వరకు, కందుల పంటకు ఎకరాకు రూ.44 ప్రీమియంతో సుమారు రూ.22 వేల వరకు బీమా ప్రయోజనం పొందవచ్చని వివరించారు. జిల్లాలో 1,800 హెక్టార్లలో మిర్చి సాగు జరిగిందని, మిర్చి పంటకు ఎకరాకు రూ.360 ప్రీమియం చెల్లించడం ద్వారా సుమారు రూ.90 వేల వరకు పంట బీమా రక్షణ పొందే అవకాశం ఉందని తెలిపారు. పత్తి, వేరుశనగ పంటల బీమా ప్రీమియం చెల్లింపునకు జూలై 15 చివరి తేదీ కాగా, మిగతా అన్ని పంటలకు జూలై 31 వరకు గడువు ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని పంటలకు బీమా చేయించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# జలధారజలహారతి పనులు వేగవంతం చేయాలి..

: జిల్లాలకు రూ.2 కోట్ల నిధుల విడుదలకు

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

నంద్యాల, జూలై 13 ప్రభాతవార్త ప్రతినిధి:



జలధారజలహారతి కార్యక్రమం అమలు పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం పోలవరం ప్రాజెక్టు సైట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల వృద్ధి, సాగునీటి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా మాట్లాడుతూ, జిల్లాలో జలధార జలహారతి కార్యక్రమం కింద చేపట్టిన చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ చానళ్ల అభివృద్ధి, భూగర్భ జలాల వృద్ధికి చేపట్టిన పనుల పురోగతిని రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. జూన్ నెల నుండి ఇప్పటివరకు జిల్లాలో నమోదైన వర్షపాతం సాధారణ వర్షపాతంతో పోలిస్తే తక్కువగా ఉన్నప్పటికీ, వర్షపు నీటిని గరిష్టంగా ఒడిసిపట్టేలా చేపట్టిన జలధార జలహారతి పనులు ఆశించిన ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గుర్తించిన జలధార పనుల్లో ఇప్పటికే 97 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, చెరువుల సామర్థ్యాన్ని పెంపొందించడం, భూగర్భ జలాలను పునరుజ్జీవింపజేయడం, సాగునీటి లభ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆమె సియం కు వివరించారుఅదేవిధంగా, ఏపీఎస్ఐడీసీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1,023 సాగునీటి పథకాల పునరుద్ధరణ పనులను చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే, జలధార కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసేందుకు ప్రతి జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున అదనపు నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ, ఇరిగేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శంకర్ రెడ్డి, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రఘురాం తదితర అధికారులు పాల్గొన్నారు



# గుప్త నిధుల కోసం.. తవ్వకాలు..!

హాలహర్వి, జూలై 13, ప్రభాతవార్త;



మండలంలోని టి.సాకిబండ గ్రామంలో శ్రీ శివరామ తాత మఠంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధులు తవ్వకాలు చేపట్టారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామశివారులో కొండపై ఉన్న శివరామతాత మఠంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని

2లో



# ముచ్చుమర్రిలో.. కుక్కల స్వైరవిహారం..!

- తీవ్రంగా గాయపడిన బాలుడు
- చికిత్సకోసం ఆసుపత్రికి తరలింపు
- గ్రామం సందర్శించిన అధికారులు





పగిడ్యాల, జూలై 13,ప్రభాతవార్త :

పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో కుక్కల స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో రోడ్డుమీద రాత్రివేళల్లో వెళ్లాలన్నా వృద్ధులు, చిన్న పిల్లలు భయాందోళన చెందుతున్నారు. ఆదివారం రాత్రి కొత్త ముచ్చుమర్రి గ్రామానికి చెందిన జయకృష్ణ భార్య సరస్వతి చికెన్ కొసం పాత ముచ్చుమర్రిలోని చికెన్ సెంటర్‌కు వచ్చి చికెన్ తీసుకుంటన్న నేపథ్యంలో అమె కుమారుడు ప్రణీత్‌శివ (3) బాబు బిస్కెట్లు తింటుండగా దగ్గరలో ఉన్న కుక్క తీవ్రంగా గాయపరిచింది. దీంతో సున్నితమైన ముఖంపై తీవ్రమైన రక్త గాయం కావడంతో భయాందోళన చెందిన బాబు స్పృహతప్పిపడి పోయాడు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం నందికొట్కూరు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా వుండటంతో వైదు ్యల సూచనలమేరకు హుటాహుటీన తీవ్రంగా గాయపడిని బాబును కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రణీత్‌కు చికిత్సలు నిర్వహిస్తున్నారని ప్రణీత్ శివ బాగానే వున్నారని సాయంత్రం అంగన్వాడీ టీచర్ కృషిద్‌బీ తెలిపారు.

**ముచ్చుమర్రి గ్రామాన్ని సందర్శించిన అధికారులు :** కుక్కకాటుకు గురైన బాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రణీత్ కుక్కకాటుకు గాయపడిన సమాచారం దావనాలంగా వ్యాపించడం తో సోమవారం గ్రామాన్ని ఆత్మకూరు డిడిఓ అన్వారాబేగం, పగిడ్యాల వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్, డిప్యూటి ఎంపిడిఓ అబ్బుర్‌రహీం సందర్శించి సంఘటనపై విచారించారు. ప్రణీత్ తండ్రిని అడిగి సమాచారం సేకరించారు. ఆసుపత్రిలో బాబు చికిత్స పొందుతున్నారని బాగానే ఉన్నరని వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాశీం పాల్గొన్నారు.






# ఆడిట్ అధికారుల నిర్లక్ష్యంతో.. కాంట్రాక్టర్లకు బిల్లుల జాప్యం?

: రూ.2 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపణలు

: బిల్లుల చెల్లింపులో జాప్యంపై నేడు ఆడిట్ కార్యాలయం ఎదుట ధర్నాకు సిద్ధత

నంద్యాల, జూలై 13 ప్రభాతవార్త ప్రతినిధి :

మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని మున్సిపల్ కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల నుంచి సుమారు రూ.2 కోట్ల విలువైన వర్క్ బిల్లులు, సిబిల్లులు ఆడిట్ విభాగం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పనులు పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆడిట్ అధికారులు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కాంట్రాక్టర్లు అంటున్నారు. ఈ కారణంగా తమకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాపోతున్నారు. బిల్లుల ఆమోదం కోసం పలుమార్లు ఆడిట్ కార్యాలయాన్ని సంప్రదించినా అధికారులు సరైన సమాధానం ఇవ్వకుండా "కొత్తగా బాధ్యతలు స్వీకరించాం" వంటి కారణాలు చెబుతున్నారని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. అదే సమయంలో ఉద్యోగుల జీతాల బిల్లులు మాత్రం ఎలాంటి జాప్యం లేకుండా ఆమోదం పొందుతున్నాయని వారు పేర్కొంటున్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు బిల్లుల ఆమోదానికి గతంలో 3 శాతం, ప్రస్తుతం 5 శాతం వరకు అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించలేదు. ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు మధ్యాహ్నం 12 గంటలకు నంద్యాల ఆడిట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు కాంట్రాక్టర్లు తెలిపారు. గమనిక: బిల్లుల ఆమోదంలో అవినీతి, లంచాల ఆరోపణలపై సంబంధిత అధికారుల స్పందన రావాల్సి ఉంది. వారి వివరణ వెలువడిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ సేవలు : ఎమ్మెల్యే కోట్ల

డోన్ జులై 13 ప్రభాతవార్త :



డోన్ పట్టణ ప్రజలకు పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టే దిశగా డోర్ మున్సిపాలిటీకి నూతనంగా అందుబాటులోకి వచ్చిన సెప్టిక్ ట్యాంక్ ను వాహనాన్ని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టిక్ ట్యాంకుల శుభ్రత పనులను వేగవంతంగా సక్రమంగా నిర్వహించేందుకు నూతన వాహనం ఉప యోగపడుతుందని పేర్కొన్నారు పట్టణాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు అదేవిధంగా పట్టణంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించ దానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు

# అప్పుల బాధ తాళలేక.. రైతు ఆత్మహత్య..!

: ఓపక్క వర్షం లేక మరోపక్క అప్పుల భారం

ఆదోని రూరల్, జూలై 13, ప్రభాత వార్త:

అప్పులు బాధ తాళలేక ఓ యువ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదోని మండలంలో చోటుచేసుకుంది. పెద్దతుంబలం ఎస్ఐ విద్య శ్రీ తెలిపిన వివరాల మేరకు ఆదోని మండల పరిధిలోని హనవల్ గ్రామానికి చెందిన రైతు రవికుమార్ (45) అప్పులు బాధ తాళలేక మృతి చెందినట్లు ఆమె తెలిపారు. మృతి చెందిన రైతు రవికుమార్ కు సొంత పొలం ఒక్క ఎకరం 8 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్న తరుణంలో దాదాపుగా 15 లక్షల అప్పు అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని ఎస్ఐ తెలిపారు. అప్పులు బాధ తాళలేక పురుగుల మందు తాగి చనిపోయినట్లు ఆమె పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వర్షాలు లేక పెట్టుబడులు రాక రైతులు అప్పులకే ఆత్మహత్యలు



చేసుకుంటున్నా సందర్భాలు ఎన్నో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే ఇలాంటి రైతులకు ఆర్థిక సాయం ప్రకటించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నంద్యాలలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ప్రారంభం

ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌ను జయించాలని పిలుపు : మంత్రి ఎన్ఎండీ ఫరూక్





నంద్యాల, జూలై 13ప్రభాతవార్త :

ప్రతిని ధనంద్యాల మున్సిపల్ టౌన్ హాల్‌లో సోమవారం ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షల మహా శిబిరాన్ని రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ప్రారంభించారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ సుమారు రూ.15 వేల విలువైన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. "ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌ను జయిద్దాం" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ శిబిరం ద్వారా వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందించడమే లక్ష్యమన్నారు. 30 ఏళ్లు పైబడిన మహిళలు, పొగాకు, మద్యం వంటి అలవాట్లు ఉన్నవారు, కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు, అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారు సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వాహన సేవలను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స సులభమవడంతో పాటు పూర్తిగా కోలుకునే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, సెంట్రల్ ఫుడ్ కమిషన్ సభ్యుడు విశ్వనాథ్ రెడ్డి, సీమ కృష్ణ, రమణారెడ్డి, వసుంధర దేవి, పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జూలై 16 తుంగభద్ర నీటి విడుదల త్రాగునీటికే.. తొలి ప్రాధాన్యత

: తుంగభద్ర ప్రాజెక్టు నుంచి 1.5 టీఎంసీల నీటి విడుదల

కర్నూలు, జూలై 13, ప్రభాతవార్త :



జూలై 16న తుంగభద్ర ప్రాజెక్టు నుంచి 1.5 టీఎంసీల నీరు విడుదల కానుందని, ఆ నీరు 123 కిలోమీటర్లు ప్రవహించి కర్నూలు జిల్లాకు చేరుకోవడానికి సుమారు ఐదు రోజులు పడుతుందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి నీటి నిర్వహణ, పంట బీమాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తుంగభద్ర నుంచి విడుదలయ్యే నీటితో ఎస్ఎస్ ట్యాంకులను నింపేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజల త్రాగునీటి అవసరాలే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ట్యాంకుల నుంచి నేరుగా నీటిని తీసుకునే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని హెచ్చరించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తీవ్రంగా తగ్గిందని, పంటలకు సాగునీరు అందించే పరిస్థితి లేదని తెలిపారు. జూలై 16 తర్వాత నీటి సరఫరా ప్రారంభం కానున్న నేపథ్యంలో తహశీల్దార్లు, నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి నీటి చౌర్యాన్ని అడ్డుకోవాలని ఆదేశించారు. అనావృష్టి కారణంగా పంట దిగుబడులు తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా ఉండేందుకు పంట బీమా ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ పేర్కొన్నారు. పత్తి, వేరుశనగ పంటలకు బీమా ప్రీమియం చెల్లించేందుకు జూలై 15 చివరి తేదీ అని గుర్తు చేశారు. రైతులను విస్తృతంగా చైతన్యపరిచి స్వచ్ఛందంగా పంట బీమా ప్రీమియం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆస్పరి, కృష్ణగిరి, ఆలూరు మండలాల్లో రుణేతర రైతులు అధికంగా ఉన్నందున అక్కడ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, బ్యాంకర్లు క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే పశుపోషకులకు కూడా బీమా సదుపాయం కల్పించే అంశంపై పశుసంవర్ధక శాఖ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వచ్ఛందంగా పంట బీమా ప్రీమియంలు చెల్లించి ఆర్థిక రక్షణ పొందాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, లీడ్ జిల్లా మేనేజర్ పి. మోహన్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలి

: కలెక్టర్ రాజకుమారి గణియా..

నంద్యాల, జూలై 13 ప్రభాతవార్త ప్రతినిధి :



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం వివిధ శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తోందని తెలిపారు. అర్జీల పరిష్కారంపై అర్జీదారుల సంతృప్తి స్థాయిని ముఖ్యమంత్రి కార్యాలయం నేరుగా సమీక్షిస్తోందని పేర్కొన్నారు. అధికారులు కేవలం నివేదికలు సమర్పించడమే కాకుండా, అర్జీదారులను వ్యక్తిగతంగా కలిసి సమస్యను వివరించి పరిష్కరించే విధంగా వ్యవహరించాలని సూచించారు. దీనివల్ల ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. నంద్యాల రూరల్ తహశీల్దార్ పరిధిలో ఇనాం భూమిని పట్టా భూమిగా మార్చి అర్జీదారుడి సమస్యను పరిష్కరించడం ప్రశంసనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. మరోవైపు జూపాడుబంగ్లా మండలంలో ఒక అర్జీకి సంబంధించి తప్పు సమాచారం అందించిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. అలాగే నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నుకు సంబంధించి వచ్చిన ఫిర్యాదుపై కమిషనర్ స్వయంగా అర్జీదారుని కలిసి వివరణ ఇవ్వడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు.

# వన్యప్రాణుల వేటలో ఇద్దరికి జైలు శిక్ష

మహానంది, జూలై 13, ప్రభాతవార్తః



వన్యప్రాణులను వేటాడిన ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు ఫారెస్టు రేంజ్ అధికారి మురళీకృష్ణ తెలిపారు. గత రెండు రోజుల క్రితం మహానంది మండల ం బుక్కాపురం గ్రామ పరిధిలోని అరటి పొలాల్లో కరెంటు వల్ల అడవి పిల్లి, అడవి పందిని చంపిన వెంకటేష్, రమేష్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు అదేశించారు. మరోకరికి కోసం డిఆర్ఓ హైమావతి, రామకృష్ణ తదితరులు గాలింపు చేట్టారు.

02 page 14_02 page 14.qxd 13-07-2026 PM 10:42 Page 1



# నమస్తే ఎమ్మిగనూరు.. ప్రజా సమస్యలపై పోరుబాట

## : పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎర్రకోట రాజీవ్ రెడ్డి



**ఎమ్మిగనూరు టౌన్,జూలై 13,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమబాట పట్టనున్న నమస్తే ఎమ్మిగనూరు ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను ఇంటింటికీ వెళ్లి తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల తరఫున పోరాటం చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడంతో ప్రతిపక్ష నాయకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై రాజకీయ కక్షతో వ్యవహరిస్తోందని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ, తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఎర్రకోట రాజీవ్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో బెదిరింపులు, ఒత్తిళ్లు, కేసుల రాజకీయానికి పాల్పడడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు తమ పార్టీ భయపడదని, ప్రజల మద్దతుతో ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలకు చూపించే అభివృద్ధి లేదని, అందుకే రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ప్రజా సమస్యలపై స్పందించాల్సిన నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడం వారి వైఫల్యానికి నిదర్శనమన్నారు. నమస్తే ఎమ్మిగనూరు కార్యక్రమం ద్వారా పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను నమోదు చేస్తామని తెలిపారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్య, వైద్యం, రైతుల సమస్యలు, నిరుద్యోగం, మహిళల భద్రత, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రజల తరఫున పోరాడతామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే తమ పార్టీ లక్ష్యమని, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలకు అండగా నిలబడటం వైఎస్సార్‌సీపీ విధానమని రాజీవ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని, వాటి పరిష్కారానికి పార్టీ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ గడువు మూడు నెలలు పొడిగించాలి

## : తహసీల్దార్‌కు సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం




**బనగానపల్లె, జూలై 13 ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం బనగానపల్లె మండల సీపీఐ నాయకులు స్థానిక తహసీల్దార్ వి. చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను మరో మూడు నెలల పాటు పొడిగించాలని వారు కోరారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో అనేక లోపాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. అర్హులైన ఓటర్ల పేర్లు నమోదు కాకపోవడం, బీఎల్‌వోల నిర్లక్ష్యం, సాంకేతిక సమస్యలు, రాజకీయ జోక్యం వంటి కారణాలతో పెద్ద సంఖ్యలో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జూలై 14తో ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో ఇంకా అనేక మంది అర్హులైన ఓటర్ల వివరాలు నమోదు కాకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన సార్వత్రిక ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే ప్రక్రియలో ఆధార్ అనుసంధానం, సాంకేతిక లోపాలు, ఫారాల స్థితి తెలియకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మరోవైపు క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందించకపోవడం, నమోదు ప్రక్రియను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను మరో మూడు నెలల పాటు పొడిగించి, అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి శివయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు సంజీవులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి, సీపీఐ పలుకూరు గ్రామ శాఖ కార్యదర్శి బాలయ్య, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి స్వరూప, ఏఐఎస్ఎఫ్ బనగానపల్లె మండల అధ్యక్షుడు రాధాకృష్ణ, సీపీఐ నాయకులు వేణు, హరి, పవన్ కళ్యాణ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుప్త నిధుల కోసం.. తవ్వకాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున సున్నం పూరించడానికి వెళ్లిన గ్రామస్తులకు మఠం ఆవరణలో క్షుద్ర పూజలు చేసి బసవన్న విగ్రహాన్ని తీసి గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు తెలిసిందన్నారు. అలాగే మఠం మూల విరాటంలో స్వామివారి విగ్రహాన్ని పక్కకు తోసేసి నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు గ్రామస్తులు తెలిపారు. కొండపై పురాతన మఠం కావడంతో గుప్త నిధులు వేటగాళ్లు నిధుల కోసమే తవ్వకాలు జరిపి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు పోలీసులు సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి గుప్త నిధుల తవ్వకాలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. గుప్త నిధులు తవ్వకాలు చేపట్టిన వారు ఎవరో తెలిస్తే వారి వివరాలను తమకు తెలపాలని గ్రామస్తులను కోరారు. గుప్తనిధుల తవ్వకాలపై విచారణ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

# సర్ ప్రక్రియ గడువును పొడిగించాలి: సిపిఐ



**ఎమ్మిగనూరు టౌన్,జూలై 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రత్యేక ఓటరు సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజలకు తగిన అవగాహన కల్పించకుండా ఈ నెల 14తో గడువు ముగుస్తుందని ప్రకటించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సిపిఐ నాయకులు విమర్శించారు. పట్టణ, గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, సర్ ప్రక్రియ గడువును మరో మూడు నెలలు పొడిగించాలని కోరుతూ సోమవారం డిప్యూటీ తహసీల్దార్‌కు సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న, జిల్లా నాయకుడు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 70 శాతం ఓటర్ల నమోదే పూర్తయిందన్నారు. ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడంతో చాలామంది తమ వివరాలను నమోదు చేసుకోలేకపోయారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో గడువు ముగించడం వల్ల అర్హులైన ఓటర్లు జాబితా నుంచి తప్పిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరణించిన వారి, విదేశాల్లో శాశ్వతంగా నివసిస్తున్న వారి పేర్లు తొలగించడంపై అభ్యంతరం లేదని, అయితే సర్ పేరుతో నిజమైన ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉండకూడదని పేర్కొన్నారు. గతంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు వంటి పత్రాలు ఓటరు నమోదుకు ప్రామాణికంగా ఉండేవని, ప్రస్తుతం వాటిని పరిగణనలోకి తీసుకోవడం లేదనే సందేహాలు ప్రజల్లో ఉన్నాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఫారాలు పంపిణీ చేసినప్పటికీ ఇప్పటివరకు సుమారు 70 శాతం మాత్రమే ఆన్‌లైన్ నమోదయ్యాయని, మిగిలిన ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తి చేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. అందువల్ల రాష్ట్ర ఎన్నికల సంఘం ద్వారా గడువు పొడిగింపునకు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్, పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు వీరేష్, కార్యదర్శి తిమ్మ గురుడు, సిపిఐ నాయకులు దాదావలి, విజయేంద్ర, మల్లికార్జున, గౌడ్, కాజా, ఇస్మాయిల్, నరసింహులు, నాగరాజు, నరసప్ప, గోపాల్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బోర్లకు ఇస్తున్న, 3,ఫేస్, విద్యుత్ సమయాన్ని మార్చాలి



**పత్తికొండ జూలై 13,ప్రభాతవార్త:** ఈరోజు విద్యుత్ కార్యాలయంలో అర్జీ ఇస్తున్న దూదేకొండ గ్రామ రైతులు కర్నూలు జిల్లా పత్తికొండ మండలం దూదేకొండ గ్రామ రైతులు వ్యవసాయ బోర్లకి ఇస్తున్నటువంటి త్రీఫేస్ సమయాన్ని మార్చాలని విద్యుత్ కార్యాలయాన్ని చేరుకున్న రైతులు తెల్లవారుజామున 3, గంటలకు సమయాన్ని కేటాయిస్తే రాత్రి రెండు గంటలకు పొలానికి పోవాల్సి వస్తుంది రాత్రి వేళలో దూదేకొండ గ్రామంలోని ఒక రైతు పాము కాటు కూడా గురి కావడం జరిగిందని ఆ సమయం లో పొలాల్లో నీళ్లు కట్టేటప్పుడు కాళ్లకిందే పాములు పోయినటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయని ప్రాణాల అరిచేతిలో పెట్టుకుని పొలాలకు వెళ్లాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు అందుకే తక్షణమే సమయాన్ని ఈ విధంగా మార్చాలని ఉదయం 6 గంటల నుండి, 10 గంటల వరకు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 6 గంటల వరకు త్రీ ఫేస్ కరెంటు ఇవ్వాలని రైతులు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ, కోలంట్ల పెద్ద ఈరన్న, బి, రామాంజనేయులు మాల, కిష్ట, గ్రామ రైతులు పాల్గొన్నారు

# కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

## - సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు



**ఆదోనిలీగల్, జూలై 13, ప్రభాతవార్త;** కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో అనుబంధ రంగాల నాయకుల సమావేశం గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా పాటించడం లేదన్నారు. కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం అందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కార్మికులకు కనీస వేతనం అమలు చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా కార్మికులకు కనీసం వేతనం రూ.26 వేలు పెంచాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో పనిచేస్తున్న వర్కర్లందరూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈనెల 30వ తేదీన కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి తిప్పన్న, సహాయ కార్యదర్శి లక్ష్మన్న, కృష్ణమూర్తి, అంగన్‌వాడీ నాయకురాళ్లు సరోజ, ఆటో హనుమంతు, శ్రీనివాసులు, మున్సిపాలిటీ సోమన్న, జునైద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 14న జరిగే సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

## - ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగరాజు

**ఆదోనిలీగల్, జూలై 13, ప్రభాతవార్త;** ఈనెల 14వ తేదీన (మంగళవారం) ఆదోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగరాజు తెలిపారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ చెవి, ముక్కు, ఆర్థో మరియు కంటి సంబంధిత వ్యాధులను ధ్రువీకరించి సంబంధిత సర్టిఫికెట్లను ఆన్‌లైన ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 8న స్లాట్ బుకింగ్ చేసుకున్న అర్హులైన అభ్యర్థులు నేడు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు హాజరుకావాలని కోరారు. పైన పేర్కొనబడిన సంబంధిత అభ్యర్థులు సంప్రదించి తగు సర్టిఫికెట్లను పొందాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ కోరారు.


# పార్టీ పరిశీలకులు అప్పిరెడ్డిని కలిసిన రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు గోవింద్ నాయక్



**చిప్పగిరి,జూలై 13, ప్రభాతవార్త:** విజయవాడ తాడేపల్లి వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయం నందు సోమవారం ఎమ్మెల్సీ పార్టీ పరిశీలకులు అప్పిరెడ్డి,రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు గుండా సురేంద్రబాబును వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు గోవింద్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం పార్టీ అధినేత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, మరియు జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి సూచన మేరకు తనను ఎస్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడంతో ఎన్.గోవిందు నాయక్ తాడేపల్లి వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు,పూలమాలతో సన్మానించినట్లు చెప్పారు.అలాగే రాష్ట్రంలో జరుగుతున్న ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులు మరియు కావలిలో గిరిజన మహిళ పై జరిగిన సంఘటనను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు గోవింద్ నాయక్ వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూడవత్ వెంకటేష్ నాయక్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల భీమాను గడువులోగా చెల్లించండి..

## : పత్తికొండ మండల వ్యవసాయ అధికారి ఏ. వెంకట రాముడు.



**పత్తికొండ, జూలై13 ప్రభాత వార్త :** ఖరీఫ్, 2026 పంట కాలమునకు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన వరి మొక్కజొన్న కందులు జొన్న ఆముదం ఎండుమిరప కొర్ర సజ్జ ఉల్లి పంటలకు వర్తించును అలాగే మరియు వాతావరణ ఆధారిత పంటల భీమా పథకాల కింద గుర్తింపు పొందిన పంటలు, పత్తి వేరుశనగ టమాట సాగు చేసిన రైతులు రైతు చెల్లించవలసిన ప్రీమియం వివరములు, గడువు తేదీలను కింద పట్టికరూపములో ఇవ్వడమైనదని శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటన ద్వారా పత్తికొండ మండల వ్యవసాయ అధికారి ఏ వెంకటరాముడు పత్తికొండ మండల రైతులకు సూచించారు. పంట ఋణం తీసుకున్న రైతులు అందరూ ఈ పథకంనకు అర్హులు. పంట ఋణం తీసుకోని రైతులు సమీప బ్యాంకు బ్రాంచ్/కోఆపరేటివ్ సొసైటీ/ అధీకృత చానల్ బాగస్వామి/ కామన్ సర్వీసు సెంటర్స్/ ఇండియా పోస్ట్/ ఇన్సూరెన్సు కంపెనీ లేదా వారి అధీకృత ఏజెంట్ ను సంప్రదించి ప్రీమియంను చెల్లించుకొనవచ్చుని .పంట ఋణం పొందని రైతు స్వీయ దృవీకరణ పత్రమును కామన్ సర్వీసు సెంటర్స్ లేదా ఇతర మాధ్యమాల ద్వారా సమర్పించవచ్చును. గమనిక: ఈ పంటల్లో(ప్పు) నమోదు చేయబడిన పంట, బ్యాంకు నందు ఋణం తీసుకున్న పంట రెండూ కూడా ఒకటై ఉండవలెనని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణపై బిజేపి ప్రభుత్వం పై విమర్శలు

## - శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తాం

## - మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.రత్నాకర్

**నంద్యాల టౌన్,జూలై 13,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం రాజకీయ కుట్రకు పాల్పడుతోందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.రత్నాకర్ విమర్శించారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో చట్టపరమైన మార్పులు జరిగే వరకు శాంతియుత ప్రజాస్వామ్య పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలోని పూరజ్ గ్రాంఢ్ హోటల్‌లో జిల్లా మాల మహానాడు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఎస్సీ వర్గీకరణఅంశానికి కాంగ్రెస్ పార్టీ బీజం వేయగా దానిని దేశ వ్యాప్తంగా అమలు చేసే దిశగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లిందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ఎస్సీ రిజర్వేషన్ల ప్రయోజనాలు చాల తక్కువ మందికే అందుతున్నాయని పేర్కొంటూ దేశ వ్యాప్తంగా ఉన్న 1108 ఎస్సీ కులాలకు, అలాగే తెలుగు రాష్ట్రాల్లోని 59 ఎస్సీ కులాలకు వర్గీకరణ ద్వారా సమాన న్యాయం ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగురాష్ట్రాల్లో మాల సామాజిక వర్గం అన్యాయానికి గురి అవుతొందని ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పంధించడం లేదన్నారు. రిజర్వేషన్ల ప్రయోజనం పొందిన మాల ఉద్యోగులు, నాయకులు కూడా సమాజ ప్రయోజనాల కోసం ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సంకల్పం బలంగా ఉంటే ఏ చట్టానైన్నా ప్రభుత్వం పున:పరిశీలించాల్సి వస్తుందని, మాల సామాజిక వర్గం ఐక్యంగా శాంతియుతంగా ఉద్యమానికి సిద్దం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మాలమహానాడు నాయకులు కొప్పెర చిన్న చెన్నయ్య, దాసరి చిన్న లింగమయ్య, శ్రీరాములు, చంద్రశేఖర్, శ్రీకాంత్, లక్క కేశవ, సురేష్, గిరి, కడారి గిరీష్‌కుమార్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ను రివర్షన్ చేయడం సంతోషం

## : మాజీ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్



**డోన్ జూలై 13 ప్రభాతవార్త :** మున్సిపల్ కమిషనర్గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ గౌడ్ ను ఉన్నతాధికారులు రివర్షన్ కల్పిస్తూ ఉత్తర్వులు రావడం సంతోషకరమని మాజీ మున్సిపల్ చైర్మన్ సప్తశైలా రాజేష్ అన్నారు సోమవారం మున్సిపల్ కార్యాలయం నందు చైర్మన్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు వైసిపి నాయకులు స్వీట్లు పంచిపెట్టుకుంటూ సంబరాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసాద్ గౌడ్ డోన్ మున్సిపల్ కమిషనర్ గా దాదాపు 20 నెలలు లో మున్సిపాలిటీని భ్రష్టు పట్టించారని విమర్శించారు ఎందుకంటే సూపరిండెంట్ గా ఉన్న వ్యక్తిని ఏకంగా కమిషనర్ స్థానం కలిగిస్తే ఇలాగే ఉంటుందని పట్టణ ప్రజలు వైసిపి నాయకులు ఆరోపించారు ఏది ఏమైనా ప్రసాద్ గౌడ్ ను కమిషనర్ స్థానం నుండి రివర్శన్ కల్పించడం వల్ల వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు రాబోయే మున్సిపల్ కమిషనర్ గారు మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో నడిపిస్తారని కోరుతూ ఈ కార్యక్రమంలో జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు ఆర్ ఈ రాజ వర్ధన్ పట్టణ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి మండల అధ్యక్షులు సోమేశ్ యాదవ్ పట్టణ ఉపాధ్యక్షులు క్వాలిటీ అబ్దుల్లా పూజారి వంశీ గడ్డం సురేష్ ఆర్ట్ రమణ వెంకట రాముడు నాగేంద్ర డీలర్ రఘు చంద్ర సిపిఎం నాయకులు నక్కి శ్రీకాంత్ షమీం బేగం తదితరులు పాల్గొన్నారు

# సొసైటీ చైర్మన్‌పై నిరాధార ఆరోపణలు చేయడం తగదు

**దేవనకొండ, జూలై 13, ప్రభాతవార్త;** దేవనకొండ సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్‌పైన ఆస్పరి మండలానికి చెందిన మూలింటి చంద్రశేఖర్ నిరాధారణమైన ఆరోపణలు చేయడం తగదని టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లి రంగడు, టీడీపీ నాయకులు మల్లికార్జునగౌడ్, శాంతికుమార్ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ దళితుల భూమిని ఆక్రమించాడని వారి భూమి లాక్కున్నాడని వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ ఆ భూమి తమ తండ్రి నుంచి వచ్చిందని, తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. తాము ఎవరి భూమిని లాక్కోలేదని సమాధానమిచ్చారు.

# ఎస్ఐఆర్ నాణ్యతతో పూర్తి చేయాలి

## : జూలై 14లోగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ

## : జిల్లాలో 96 శాతానికి పైగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్



**కర్నూలు, జూలై 13, ప్రభాతవార్త :** కర్నూలు నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తిస్థాయి పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలు పట్టణంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఉన్న 76, 78, 79, 80 పోలింగ్ కేంద్రాలు, చిదంబరం వీధిలోని వివేకానంద బాల విద్యా మందిర్ హైస్కూల్‌లోని 181, 182 పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వారీగా జరుగుతున్న పరిశీలన, డేటా నమోదు, ఎన్యుమరేషన్ ఫారాల పరిశీలన, ఏఎస్‌డీ జాబితాల తయారీ, అన్‌కలెక్టబుల్ ఓట్ల వివరాలను సమగ్రంగా పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో అన్‌కలెక్టబుల్ ఓట్ల శాతం అధికంగా ఉండటంపై అధికారులను ప్రశ్నించిన కలెక్టర్, గాయత్రి అపార్ట్‌మెంట్స్, గాయత్రి టవర్స్ ప్రాంతాల్లో ఇంటింటి పరిశీలన వివరాలను పరిశీలించారు. వలస వెళ్లిన ఓటర్లకు ఫారం6 అందజేశారా లేదా అనే అంశాన్ని కూడా నిర్ధారించి, ప్రతి వివరాన్ని ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఏఎస్‌డీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్) జాబితాలను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సంతకాలతో ధృవీకరించిన అనంతరం యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి అంశాన్ని నమోదు చేయాలని, జూలై 14లోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమయపాలనతో పాటు నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకుండా, అనర్హుల పేర్లు జాబితాలో లేకుండా ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జిల్లా కలెక్టర్, గత నెల రోజులుగా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. బీఎల్‌ఓలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ఏఈఆర్‌ఓలు, అదనపు ఏఈఆర్‌ఓల పర్యవేక్షణలో ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తుది ఓటరు జాబితాను జూలై 21న ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రచురించనున్నట్లు వెల్లడించారు. అబ్సెంట్, షిఫ్టెడ్, మరణించిన ఓటర్ల వివరాలను కేవలం బీఎల్‌ఓల నివేదికల ఆధారంగా కాకుండా, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కూడా పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగంగా కొనసాగుతోందని, బుక్‌ఏకాల్స్ ద్వారా వచ్చిన 9 వేలకుపైగా ఫిర్యాదులు, సందేహాలను తిరిగి ఓటర్లను సంప్రదించి పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, 100 శాతం నాణ్యతతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట వేగం...సురక్షితంగా గమ్యం ఎస్సై



**వెలుగోడు,జూలై 13,ప్రభాతవార్త:** వాహనాదారులు నిర్దిష్ట వేగంలో వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని వెలుగోడు ఎస్సై నరేష్ అన్నారు. సోమవారం ప్రధాన సెంటర్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్భగంఅ పలు వాహనలకు సంభంధించిన పత్రాలు లేని వాటిపై కేసు నమోదు చేసి జరిమానా విధించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ద్విచక్ర వాహన నడిపి ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, ప్రమాదాలు జరిగినప్పుడు అవి ప్రాణాలు కాపాడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుబ్బకృష్ణ, ఖుసినాయక్, లక్ష్మినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథ్లాన్ లేజర్ రన్ పోటీల్లో గురుకుల విద్యార్థుల సత్తా

**జూపాడుబంగ్లా,జూలై 13,ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథ్లాన్ లేజర్ రన్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.విజయబాస్కర్‌రెడ్డి తెలిపారు. డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల జూపాడుబంగ్లా విద్యార్థులు ఈ నెల 11 నుండి 12 వ తేదీ వరకు ఏలూరులో నిర్వహించిన 10వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మోడరన్ పెంటాథ్లాన్ లేజర్ రన్ చాంఫియన్‌షిప్-2026లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి పలు పతకాలును కైవసం చేసుకున్నారు. అండర్-17 బాలుర టీమ్ ఈవెంట్‌లో జాన్‌మోజేష్, మధుకిరణ్, రాజన్నలతో కూడిన జట్టు 2400 మీటర్ల లేజర్ రన్‌లో స్వర్ణ పథకం,సాధించి కళాశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. వ్యక్తిగత విభాగంలో ఎస్.అఖిల్ రజిత పతకం, పవన్‌కుమార్‌రెడ్డి కాంస్యపతకం, సాధించి ప్రతిభను చాటారన్నారు.అదే విధంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.విజయబాస్కర్‌రెడ్డి మాస్టర్-ఏ విభాగంలో జరిగిన 1800 మీటర్ల లేజర్ రన్‌లో రజిత పతకం సాధించి కళాశాలకు మరో గౌరవాన్ని తీసుకువచ్చారు. విద్యార్థులకు నిరంతరం శిక్షణ అందిస్తూ వారిని రాష్ట్రస్థాయిలో విజేతలుగా తీర్చిదిద్దడంలో ఆయన కృషి చేశారని పలువురు కొనియాడారు.సోమవారం కళాశాలలో విజేతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎస్.ఎన్.మూర్తి, వైస ప్రిన్సిపాల్ దామోదర్‌రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

03 page 14_03 page 14.qxd 13-07-2026 PM 10:42 Page 1



# సర్ సర్వేను 14న.. పూర్తిచేయాలి



**రుద్రవరం, జూలై 13, ప్రభాతవార్త:**
రుద్రవరం మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ సర్వేను ఈనెల 14 తేది కల్లా 100 శాతం పూర్తిచేయాలని ఆర్డీవో చల్లా విశ్వనాథ్ తెలిపారు. సోమవారం మండలంలోని అయా గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్ సర్వేను ఆయన తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కోటకొండ, పెద్దకంబలూరు, రుద్రవరం సచివాలయాలను తనిఖీచేశామన్నారు. అలాగే మండలంలో 51 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. 38,101 ఓటర్లు ఉన్నారన్నారు. ఈఎం ఫారం ప్రతిఒక్కరికి ఇంటింటికి చేర్చామన్నారు. తిరిగి 32,930 ఈఎం ఫారాలను అన్‌లైన్ చేయడం జరిగిందనా న్నరు. ఈ సర్ సర్వే ఇప్పటి వరకు 95 శాతం పూర్తి అయిందన్నారు. మిగిలిన ఓటర్లు కొందరు డెత్, డబుల్ ఓటర్లు, పెళ్లి అయిన ఓటర్లు, ఇక్కడి నుండి వేరే గ్రామాల్లో స్థిరపడ్డవారు ఉన్నారన్నారు. ఈసర్ తనిఖీల్లో పెద్దకంబూరు గ్రామంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నాయకులు భాస్కర్, బాలనరసింహుడు ఆర్డీవో విశ్వనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే ఈనెల 14న సర్ సర్వే ముగుస్తుండడంతో ఓటర్ల డిజిటలైజేషన్ వందశాతం పూర్తి కాలేదని అందువల్ల చాల మంది పౌరులు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని సర్ సర్వే ప్రక్రియను మూడు నెలల గడువు పొడిగించి పూర్తి ప్రత్యేక సమగ్ర సర్వేను పూర్తిచేయాలని వారు కోరారు. మరణించిన వారి పేర్లు తొలగించినా కొత్తగా నమోదుచేసిన వారి పేర్లను చదివి వినిపించాలన్నారు. పౌరుల నుంచి అభ్యంతరాలు వెలువడితే అభ్యంతరాలు స్వీకరించి వాటిని పరిశీలించిన తరువాతనే తుది ఓటర్ల జాబితాను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ నాగవీణ, వీఆర్వోలు వెంకటేష్, గురుస్వామి, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ అకస్మిక తనిఖీలో తహశీల్దార్



**కర్నూలు విద్య, జూలై 13, ప్రభాతవార్త:**
కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ రూరల్ మండలం బాలాజీనగర్ 103వ సచివాలయంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను రూరల్ తహశీల్దార్ రమేష్‌బాబు అకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది భానుప్రకాష్, సుమలత, బిజెపి ఎస్సీమోర్చా రాష్ట్ర నాయకులు వెల్పుల గోపాల్‌లు పాల్గొన్న సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో గల అన్ని బూత్‌లలో సర్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని సమయం తక్కువగా ఉందని సిబ్బందిని కూడ పెంచే ప్రయత్నం చేస్తామని తహశీల్దార్ వివరించారు. ప్రతిఒక్క ఓటరు సద్వినియోగం చేసుకొని అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో కోడుమూరు రూరల్ మండల అధ్యక్షులు బెస్త ఈరన్న, బూత్ అధ్యక్షులు కురువ శివ, మహేష్ టీడీపీ నాయకులు ఈరన్న గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఈబీజీ గోవింద్‌గౌడ్‌కు ఘన స్వాగతం...

**– ఘనంగా శ్రీ విజయాంధ్రతీర్థుల విశ్వవిఖ్యాత 412వ ఆరాధన మహోత్సవాలు**

**హొళగుంద, జూలై 13, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన హొళగుందలో శ్రీ విజయాంధ్రతీర్థుల సేవా ట్రస్ట్ సభ్యులు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్‌గౌడ్‌కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. శ్రీ విజయాంధ్రతీర్థుల విశ్వవిఖ్యాత 412వ ఆరాధన మహోత్సవాల చివరి రోజు అత్యంత వైభవంగా నిర్వహించిన రథోతసవం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు కర్ణాటక రాష్ట్రం నలుమూలల నుంచి వందలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. మేళతాళాలు, భజనలు, నృత్య కోలాటాలు, హరినామ సంకీర్తనల మధ్య రథోత్సవం అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ పార్టీ సీనియర నాయకులు ఈబీజీ గోవింద్‌గౌడ్ ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశశారు. దేవస్థా పెద్దలు, వేద పండితులు ఈబీజీ గోవింద్‌గౌడ్‌ను ఆశీర్వదించి సన్మానించారు. అనంతరం వారి చేతులమీదుగా రథోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. భక్తుల హర్షధ్వానాల మధ్య రథోత్సవం విజయవంతంగా కొనసాగింది. అనంతరం ఈబీజీ గోవింద్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు ప్రేమతో, భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదం వడ్డించారు. సమాజసేవే పరమావధిగా భావించే ఈబీజీ గోవింద్‌గౌడ్ ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక, సామాజిక, సేవా కార్యక్రమాల్లో ముందుండి ప్రజలకు అండగా నిలుస్తూ అందరి అభిమానాన్ని చూరగొంటున్నారు. ప్రజాసేవతో పాటు దైవసేవను కూడా సమానంగా భావిస్తూప్రపతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. టీడీపీ పార్టీ నాయకులు, గ్రామపెద్దలు, కార్యకర్తలు, శ్రీ విజయాంధ్రతీర్థుల సేవా ట్రస్ట్ సభ్యులు, దేవస్థాన కమిటీ సభ్యులు, వేద పండితులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైసీపీ కార్యకర్తకు మాజీ సర్పంచ్ పరామర్శ

**– ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కార్యకర్తను పరామర్శించిన మాజీ సర్పంచ్**

**మంత్రాలయం, జూలై 13, ప్రభాతవార్త;**



మంత్రాలయం మండలం బసాపురం గ్రామానికి చెందిన కురువ లింగారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి సోమవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కురువ లింగారెడ్డిని పరామర్శించి, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తాం

**– ఎస్టీయూ మంత్రాలయం మండలాధ్యక్షులు చిన్న తిమ్మన్న**

**మంత్రాలయం, జూలై 13, ప్రభాతవార్త;**



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఎస్టీయూ మంత్రాలయం మండలాధ్యక్షులు చిన్న తిమ్మన్న, ప్రధాన కార్యదర్శి వీరేష్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ 12వ పీఆర్‌సీ అమలు, పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను వెంటనే ఇవ్వాలని, రూ.30 వేల కోట్లకు పైగా పెండింగ్ బకాయిలను మంజూరు చేయాలన్నారు. టెట్‌ను రద్దు చేయాలని, ఆర్థికపరమైన డిమాండ్లపైన ఈనెల 14వ తేదీన కర్నూలులో ఫ్యాప్టో తలపెట్టిన పికెటింగ్ ర్యాలీకి మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నరాజు, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎర్రిస్వామి, రామచంద్ర, సీనియర్ నాయకులు సులేమాన్, శ్రీనివాసులు, వీరేష్, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్, లక్ష్మన్న, రామకృష్ణ, జాకీర్, రఘురామ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఈఓల గోడు వినండి.. పరిష్కారం చూపండి

**తుగ్గలి, జూలై 13, ప్రభాతవార్త:**
విధులకు ఎలాంటి అంతీరాయం లేకుండా నిర్వర్తిస్నుప్పటికి ఐదు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని ఎంపూఈఈఓలు నాగరాజు, రంగయ్య, అజారుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం తుగ్గలి మండలంలో పని చేస్తున్న ఎంపీఈఓలతో కలిసి తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయమోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు గత 12 సంవత్సరాలుగా వ్యవసాయశాఖలో సేవలందిస్తున్న తమకు ప్రతి ఏడాది మార్చిలో రావాల్సి న సర్వీసు రెన్యూవల్ జీవో ఈ ఏడాది కూడా విడుదల కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి నెల నుంచి నిధుల కొరత, సాంకేతిక కారణాలతో వేతనాలు నిలిచి పోవడంతో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో కుటుంబ పోషణ భారంగా మారిందని అప్పులు చేసి జీవనం కొనసాగించే పరిస్థితి ఏర్పడిందన్నారు. అయినప్పటికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తమ విధులను విధులను నిర్వహిస్తున్నామని వివరించారు. నాన్ శా ంక్షన్ పోస్టులను శాంక్షన్ పోస్టులుగా మార్చడం శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించడం, సమాన పనికి సమాన వేతనం కింద నెలకు రూ.35 వేల వేతనం అమలు చేయడం, హెల్త్ కార్డులు, గ్రాట్యుటి లేదా ఎక్స్‌గ్రేషియా, మహిళా ఉద్యోగినులకు చైల్డ్‌కేర్ సెలవులు మంజూరు చేయడంతో పాటు ప్రతి నెల సిఎఫ్ఎంఎస్ ద్వారా సకాలంలో వేతనాలు చెల్లించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓలుమహేష్, వినయ్ లతో పాటు మహిళా ఎంపీఈఓలు పాల్గొన్నారు.

## దేవరగట్టులో వర్షం కోసం వరుణయాగం

**– మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న ఎల్‌ఎల్‌సీ సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు తప్పెట రామ్‌రెడ్డి**

**– పూజల్లో పాల్గొన్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు శశికళ**



**హొళగుంద, జూలై 13, ప్రభాతవార్త;**
రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన మండలంలోని దేవరగట్టులో శ్రీ మాల మల్లేశ్వరస్వామి ఆలయంలో వర్షం కోసం వరుణ యాగాన్ని ఎల్‌ఎల్‌సీ సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు తప్పెట రామ్‌రెడ్డి గత మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు శశికళ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు లేక ప్రజలు, రైతులు అన్నివర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సకాలంలో వర్షాలు కురవాలని ఎల్‌ఎల్‌సీ సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు తప్పెట రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సకాలంలో వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోస్పాడు పేదల కడపు నింపడానికి గోళ్ల మరో అడుగు



**నంద్యాల, జులై 13, ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల పేద ప్రజల అవాజ్యోతి ప్రతి పేదవాడి ఇంటి పోటో పెట్టుకుని కలియు దేవుడుగా పూజించే గోళ్ల మరో అడుగు ముందుకు వేసి గోస్పాడు మండల ప్రజల అకలి కేకలకు అన్నప్రసాదమై మొబైల్ క్యాంటిన్‌ను ప్రారించించారు. నంద్యాట పట్టణంలోగత కొది నెలలుగా పేదలకు కడపునిండా అన్నంతో పాటు వ్యాది గ్రస్తులకు నెలకు సరిపడు మందులు అలాగే నంద్యాల మండలంలోని రైతులకు ఉచితంగా రసాయనిక ఎరువులు. కౌలు రైతులకు అడగానిలుస్తు వారికి సాగుకైన తానున్నానంటు విత్తనాఉల,క్రిమిసంహారికి, రసాయ ఎరువులను అందిస్తు అందరి నోట పేద దేవుడా గా కొనియాడబడుతున్న గోళ్ల రాజేష్ మరో అడుగకు మందుకు వేశారు. అందులో బాగంగా నంద్యాల నియోజక వర్గంలో అంతర్‌బాగమైన గోస్పాడు మండలంలోనే కూడా మొబైల్ క్యాంటిన్ లాంచనంగా అయన వ్యక్తిగ సలహాదరులు నూరుభాష క్యాంటిన్ ప్రారంబించారు. ఈసందర్భముగా రాన్ను కాలంలో ఎవరు అర్థాకలితో ఉండరాదనే తలంపుతోనే అయన దీనినిఈమండలంలో కూడా ప్రారింబించారని చెప్పారు. అందుకే గోళ్ల రాజేష్‌ను అశీర్వదించాలని కోరారు.

## క్షయ వ్యాధిని తరిమేద్దాం



**గూడూరు, జులై 13, ప్రభాతవార్త :**
సమాజంలో క్షయ వ్యాధి లేకుండా తరిమేద్దామని జిల్లా క్షయ వ్యాధి నిర్మూలనాధికారి డాక్టర్ యుజూ బైర్ అన్నారు. సోమవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో టి.బి ముక్త భారత కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీ.బి ఎక్స్ రే స్కానింగ్ ఏర్పాట్లను చేశారు. ఎవరికైనా క్షయ వ్యాధి ఉన్నట్లు నిరూపణ అయితే అలాంటి వారికి ప్రభుత్వమే ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందిస్తుందని డాక్టర్ యుజై బైర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్కడ ఈ నెల 18వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ నాగమహేంద్ర,క్రిష్ణారెడ్డి, ఎస్.టి.ఎస్ మల్లికార్జున,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం

**గూడూరు, జులై 13, ప్రభాతవార్త :**
గూడూరు మండలంలో ఆయా గ్రామాలల్లో నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజుల వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతే గాక ప్రైవేట్ పాఠశాలలంతా ప్రభుత్వ నిబంధలను లోబడే పనిచేయాలని సూచించారు. అదే విధంగా ఆ పాఠశాలలు వినయోగించే బస్సులు ఫిట్నస్ కలిగి ఉండాలని,పాఠశాలలో అర్హత కలిగిన వారిచే విద్యా బోధనలను నిర్వహించాలన్నారు. బస్సు డైవర్ల కంతా లైసెన్స్‌లు ఉన్న వారిచేనే బసులను నడిపించాలని చెప్పారు. అంతే గాక పాఠశాలల్లో ఇతర ఫీజలతో ఇబ్బందులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు.

## యాటకల్లు రోడ్డులో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**ఆస్పరి, జులై 13, ప్రభాతవార్త:**
ఆస్పరి నుంచి యాటకల్లు రోడ్డులో ఉన్న బ్రిడ్జి కూటిపోవడంతో రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గెఉరి అవుతన్నారని వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, సిఐటియూ మండల కార్యదర్వి రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన బస్టాండులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు గత మూడు సంవత్సరాలుగా ఎదుర్కోంటున్న రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకుని వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులను యుద్దప్రాతిపదికన చేపట్టాలని, వర్షకాలంలో విద్యార్తులు, రైతులు, ఉద్యోగులు అత్యవసర సేవలకు వెళ్ళే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఎంపిడివో గీతావాణి అక్కడికి చేరుకొని సమస్యను పరిష్కారించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారంలో రెండురోజులు పొలం పిలుస్తోంది

**–వ్యవసాయ అధికారి సుమతి**



**రుద్రవరం, జూలై 13, ప్రభాతవార్త:** మండలంలోని అన్నిగ్రామాల్లో వారానికి రెండు రోజులు పొలం పిలుసో ్తంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో వారంలో ప్రతి మంగళ, బుధవారాలు గ్రామాల్లో పొలం పిలుసో ్తంది కార్యక్రమం నిర్వహించి రైతులు సాగుచేసిన పంటలకు సోకే తెగుళ్ల, పురుగులు, సమగ్ర యాజమాన్య పంటలపై రైతులతో చర్చించి వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతుల సమస్యలు తెలుసుకొని వారు పంటలను అధికదిగబడులు సాధించేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల సిబ్బంది పాల్గొంటారని ఆమె తెలిపారు. ప్రతిగ్రామంలో రైతు సోదరులు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు.

## అడపిల్లలను చదివిస్తే మంచి భవిష్యత్తు

**– ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత**



**మహానంది, జూలై 13, ప్రభాతవార్త:**
అడపిల్లలను చదివిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని వాళ్ళ కాళ్ళమీద వారే నిలబడగలుతారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత అన్నారు. సోమవారం మహానంది మండలం తిమ్మాపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటి బచావో-బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత మాట్లాడుతూ బాలికల విద్య సమాజ అభివృద్ధికి పునాది అన్నారు. 19 సంవత ్సరాలు దాటిన తరువాతే వివాహాలు చేయాలని, అలా చేస్తే బాలింతల ఆరోగ్యసమస్యలు తగ్గుతాయన్నారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అడపిల్లలకు తెలియని వయసులో వివాహాలు చేస్తే అనారోగ్యంతో పాటు పిల్లలకు కూడ అనేక అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాలికలు సమాజానికి మణిహారమని బాలికలకు రక్షణ కల్పిద్దాం బంగారు భవిష్యత్ ్తకు పునాది వేద్దాం అన్నారు. కిశోర బాలికల సంక్షేమ అభివృద్ధి అక్షరాస్యత, ఆరోగ్యజాగ్రత్తలు, వేధింపుల నియంత్రణ, సైబర్ నేరాలు, శక్తియాప్, పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, నంద్యాల శక్తిటీమ్ సభ్యులు డీఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం శివాలయంలో పూజలు



**ఆదోనిటౌన్, జూలై 13, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో ఉన్న శివాలయంలో సోమవారం ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ జిందే శారద భర్త జిందే శంకర్‌స్వామి ఆధ్వర్యంలో భక్తులు 108 బిందెలతో జలాభిషేకం చేశారు. సకాలంలో వర్షాలు కురవాలని, పాడి రైతులను ఆదుకోవాలని పరమశివుడిని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేపట్టారు. 108 బిందెలతో గంగాభిషేకం, పంచామృతాభిషేకం, అష్టోత్తర నామావళి పూజ, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– ఏఓ ఉషారాణి**



**దేవనకొండ, జూలై 13, ప్రభాతవార్త;**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఉషారాణి రైతులను కోరారు. ఈ మేరకు సోమవారం ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పంటలను సాగుచేసిన రైతులు ఈ పథకం ద్వారా పంటల బీమా చేయించుకోవాలన్నారు. పత్తి, టమోటా, మొక్కజొన్న, సజ్జలు, వరి పంటలకు పంటల బీమా చేసుకునేందుకు ఈనెల చివరి వరకు అవకాశం ఉందన్నారు. పంటలు దెబ్బతింటే పంటల బీమా ద్వారా నష్టపరిహారం అందుతుందన్నారు. మరిన్ని వివరాలకు దగ్గరలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.


## సకాలంలో వేతనాలు అందించి ఉద్యోగభద్రత కల్పించాలి



**దేవనకొండ, జూలై 13, ప్రభాతవార్త;**
తాము గత 12 సంవత్సరాల నుంచి ఎంపీఈఓలుగా పని చేస్తున్నామని, తమకు సర్వీస పొడిగింపు రెన్యూవల్ కూడా సక్రమంగా జరగడం లేదని, వేతనాలు సకాలంలో అందడం లేదని ఎంపీఈఓలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం వారు పత్తికొండ ఏడీఏకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీఈఓలు మాట్లాడుతూ నాన్ శాంక్షన్ పోస్టు నుంచి శాంక్షనన పోస్టుగా మార్చాలన్నారు. శాశ్వతమైన ఉద్యోగభద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం రూ.35 వేలు అమలు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఎక్స్‌గ్రేషియా సదుపాయాలను, గ్రాట్యుటీ అమౌంట్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## చాగరమర్రి ఈఓ గా శబియాబేగం

**చాగలమర్రి, జులై 13, ప్రభాతవార్త:**



చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ నూతన కార్యనిర్వహణాధికారి (ఈఓ) గా షేక్ శబియాబేగం సోమవారం విధుల్లో చేరారు. గత కొన్ని నెలలుగా ఎస్‌జీఎస్‌డబ్ల్యూ డిప్యూటి ఎంపిడిఓ తారేకశ్వరి చాగలమర్రి ఇన్‌చార్జ్ ఈఓ గా బాధ్యతలు నిర్వహించేవారు. కడప జిల్లా మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్సిగా విధులు నిర్వహిస్తున్న శబియా బేగం ఇటీవల జరిగిన పదోన్నతుల్లో గ్రేడ్ 1 పంచాయతి కార్యదర్శిగా పదోన్నతి పొందటంతో ప్రభుత్వం చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ ఈఓగా ప్రభుత్వం నియమించింది. దీంతో ఆమె విధుల్లో చేరారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుద్యాన్ని మెరగు పరచి గ్రామాభివృద్దికి తమ వంతు కృషి చేస్తానని శబియా తెలిపారు. ఈ సందర్బంగా గ్రామ పంచాయతీ సిబ్బంది,సచివాలయాల సిబ్బంది ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## రైతులు పంటల బీమాకు ధరఖాస్తు చేసుకోవాలి ఏవో వరప్రసాద్..




**కోసిగి, జూలై 13, ప్రభాతవార్త :** వాతావరణ ఆధారిత పంటల బీమా పథకానికి సంబందించి రైతులందరూ పంటల బీమాకు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ సోమవారం తెలిపారు.. ప్రత్తి వేరుశనగ, టమోట పంటలకు వర్తించే బీమా పథకానికి ఈ నెల 15వ తేది లోపల ఇండస్ఇండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ పేరు మీద కామన్ సర్వీస్ సెంటర్(సీఎస్‌సీ)లో సంబందిత ప్రీమియం చెల్లించి ధరఖాస్తు చేసుకోవాలని వరప్రసాద్ తెలిపారు..ముఖ్యంగా పంటలలో వరి, మొక్కజొన్న, సజ్జ, కందులు, జొన్న, ఆముదం, ఎర్రమిరప, కొర్ర, ఉల్లి వంటి పంటలకు ప్రధానమంత్రి ఫజల్ బీమా యోజన పథకం వర్తిస్తుందని అయితే ఈ పంటలలో వరి పంటకు మాత్రం ఆగస్టు 15 వరకు ప్రీమియం చెల్లించవచ్చాన్నారు.. కాగా జూలై 31వ తేది లోపు టాటా జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్‌కు ప్రీమియం చెల్లించి పథకంలో లబ్ధిదారులు అయ్యేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.. బ్యాంకు నుండి పంట రుణాలు తీసుకున్న రైతులు బ్యాంకు సిబ్బందిని సంప్రదించి వారి పంట రుణాలకు బ్యాంకు ద్వారా ప్రీమియం చెల్లించారో లేదోనని తెసుకోవాలన్నారు..ఇంకా ఈ పథకం గురించి మరిన్ని వివరాలను తెలుసుకునేందుకు సంబందిత రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు..కావున రైతులందురూ ఈ విషయాన్ని గమనించి వెంటనే బీమాకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు..

## 99 శాతం సర్ పూర్తి

**చాగలమర్రి , జూలై 13, ప్రభాత వార్త :**



మండల వ్యాప్తంగా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రిక్రియను 99 శాతం పూర్తి అయ్యిందని తహసీల్దారు పణీంద్రుడు తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని మూడవ సచివాలయంలో బిఎల్‌ఓలు చేస్తున్న సర్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఆయన సోమవారం పరిశీలించి తగు సూచనలు,సలహాలను ఇచ్చారు. గడువు తేది అయిన ఈ నెల 14 నాటికి వంద శాతం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ తారకేశ్వరి,తహసీల్దారు కార్యాలయ జూనియర్ సహాయకురాలు మోనిక,బిఎల్‌ఓలు పెద్దయ్య,కార్యదర్శి ఎస్తేర్,రాము తదితరులు పాల్గొన్నారు.

04 page 14_04 page 14.qxd 13-07-2026 PM 11:20 Page 1



# తంబళ్లపల్లె నియోజకవర్గం ఇన్‌చార్జి నియామకం కోసం పార్టీ బీసీ కుస్తీ



**నంద్యాల జూలై 13 ప్రభాతవార్త ప్రతినిధి :** తంబాలపల్లి నియోజకవర్గం ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వడానికి పోటీ అధికం కావడంతో దానిని ఏకగ్రీవం చేయడానికి రోడ్డు భవనాల శాఖ మాత్యులు డిసి జనార్ధన్ రెడ్డి కుస్తీ పడుతున్నారు సోమవారం అన్నమయ్య అన్నమయ్య జిల్లా ఇన్చార్జి అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తంబళ్లపల్లె నియోజకవర్గం ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడానికిప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంఈ సందర్భంగా రోడ్డు భవనాలు మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ చేపడుతున్నామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తంబళ్లపల్లె నియోజకవర్గానికి పార్టీ ఇన్‌చార్జిని నియమించాల్సిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు. గతంలో రెండు మూడు సార్లు ఇన్‌చార్జి నియామకంపై చర్చలు జరిగినప్పటికీ తుది నిర్ణయం వెఇన్‌చార్జి నియామక ప్రక్రియలో ఎవరు అడ్డుపడుతున్నారు, ఎవరు బలప్రదర్శనలకు దిగుతున్నారనే అంశాలపై పార్టీ అధిష్టానం వద్ద స్పష్టమైన నివేదిక ఉందన్నారు. బలప్రదర్శనలతో ఎలాంటి ప్రయోజనం ఉండదని, పార్టీ అధిష్టానం నిర్ణయమే అందరికీ శిరోధార్యమని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా నాయకులకు భిన్నాభిప్రాయాలు ఉండవచ్చని, అయితే మెజార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాల ఆధారంగానే పార్టీ అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాల్సిన అవసరం ఉందని, ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ముఖ్య నాయకులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తామని, స్థానిక నాయకుల అభిప్రాయాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారు తెలిపారు.



# వర్షం కోసం వరుణయాగం..!



**చాగలమర్రి, జూలై 13 , ప్రభాతవార్త :** వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ చాగలమర్రి పట్టణంలోని రామ లింగేశ్వరస్వామీ (పాత శివాలయం) ఆలయంలో మండల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ దుకాణాల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వరుణయాగం నిర్వహించారు. వేదపండితులు కిషోర్‌శర్మ, ప్రసాద్‌శర్మ, పవన్‌శర్మ, యజ్వాశర్మలు వేద మంత్రోచ్చారణాలతో 1008 బిందెలతో రామలింగేశ్వర స్వామీకి ఘట్టాభిషేకం, గణపతి హోమం, కలశపూజ, పూర్ణాహుతి, మహారుద్రాభిషేకం, శిఖర కుంభాభిషేకం, గణపతి హోమం, వరుణయాగం చేసారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వరుణుడు కరుణించి వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు, ప్రజలు సుభిక్షముగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు విజయ్ శేఖర్, ఏఓ రంగనేతాజీ, ఆలయ అధ్యక్షులు వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ దుకాణాల యజమానులు, సల్ల నాగరాజ్ యాదవ్, ఆదవేణి రవి, ప్రసాద్ రెడ్డి, దస్తగిరి,



శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వీరయ్య, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వర్షం కురవాలని శివుని 108 బిందెలతో జలాభిషేకం



**ఆస్పరి, జూలై 13, ప్రభాతవార్త:** వరుణదేవుడు కరుణించాలని శివునికి 108 బిందెలతో జలాభిషేకం చేశారు. సోమవారం మండల పరిధిలోని శంకరబండ రామతీర్థంలో రామలింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రూపామోహన్ శర్మ, శాంతయ్య స్వామిలు ప్రత్యేక పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వరుణదేవుడు కరుణించాలని రైతులు అకాశం చూస్తున్నారు. మండలంలో రైతులు ఖరీఫ్ సీజన్లో పొలాల్లో విత్తిన పత్తి, కంది, సజ్జ పంటలు సాగుచేసుకున్నారు. దాదాపుగా 20 రోజులుగా వర్షం లేక పోవడంతో రైతులు ఆంధోళనకు గురిఅవుతున్నారు. వరుణ దేవుడు కరుణించాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శంకరబండ భజన మండలి సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించడం మన బాధ్యత

**- మాధవరం ఎస్ఐ విజయకుమార్**
**- మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సమావేశం**



**మంత్రాలయం, జూలై 13, ప్రభాతవార్త;** మహిళలను గౌరవించడం మన బాధ్యత అని మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రచ్చుమర్రి మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ అశోక్‌నాయక్ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిన్న పిల్లలపై, మహిళలపై జరిగే నేరాలు, ఈవ్‌టీజింగ్ గురించి, వాటికి ఉన్న శిక్షల గురించి తెలియజేశారు. బాల్యవివాహాలు చేయరాదని, బాల్యవివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి తెలియజేశారు. మైనర్‌లు వాహనాలు నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాలు, అందుకు గల శిక్షలను తెలియజేశారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని, స్కూల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, వీటి గురించి విద్యార్థులు మరో నలుగురికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# క్షణికావేశంలో వ్యక్తి ఆత్మహత్య

**:చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి..**



**వెల్దుర్తి, జులై 13,ప్రభాతవార్త** మండలంలోని రత్నాపల్లి గ్రామానికి చెందిన బోయ జయన్న(34)క్షణికావేశంలో భార్యను బెదిరించ బోయి నిన్నటి దినము ఆదివారం తన పొలంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన చుట్టు ప్రక్కన పొలాల వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు అతనిని వెల్దుర్తి సిహెచ్సికి తీసుకువచ్చారు. వైద్యులు వైద్య సేవలు అందించి మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు అక్కడ కోలుకోలేక అర్ధరాత్రి చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతను తన కుటుంబాన్ని పట్టించుకోకుండా మద్యానికి బానిసై తిరుగేవాడు. ఈ విషయంలో జయన్న భార్య రామలక్ష్మి గట్టిగా అడుగగా భార్య భర్తల మధ్య చిన్న గొడవ జరిగింది. అంతటా భార్యని బెదిరించాలనే ఉద్దేశంతో క్షణికావేశంలో పొలంలో పురుగులు ముందు తాగగా అతని బంధువైన మురళీమోహన్ చూసి వెంటనే వెల్దుర్తి ప్రభుత్వాసుపత్రికి తీసుకొని పోగా, అక్కడ వైద్యుల పరీక్షించి మెరుగైన వైద్యం కొరకు కర్నూలు ప్రభుత్వానికి తీసుకొని పోగా ఈరోజు ఉదయం జయన్న మృతి చెందాడు. ఇతనికి భార్య రామలక్ష్మి, ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# అభివృద్ధికి ఋణాలు

**తుగ్గలి, జూలై 13, ప్రభాతవార్త:** నిధుల కొరతతో తమ వ్యవసాయ భూములను సాగుకు అనుకూలంగా మార్చుకోలేక ఇబ్బందులు పడుతున్న రైతన్నలను ఆదుకునేందుకు భూముల అభివృద్ధి కోసం త్వరలోనే ప్రత్యేక ఋణాలు మంజూరు చేయనున్నట్లు ఉప్పర్లపల్లి సొసైటి చైర్మన్ అప్పవేణు తెలిపారు. శోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు సహకార సంఘాల ద్వారా క్షేత్రస్థాయిలో రైతులకు లబ్ధిచే కూపర్చాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయించిందన్నారు. దీనికి స్తానిక ఎమ్మెల్యే సహాయ సహకారాల వల్ల ఈ నిధులు ఉప్పర్లపల్లి సొసైటికి సకాలంలో అందుబాటులోకి వచ్చాయన్నారు. దీంతో ఆయన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం ఈ ఋణఫ సౌకర్యం కల్పిస్తుందని, ఎమ్మెల్యే సహకారంతో వచ్చిన ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సొసైటి కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకొని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓ గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాగంటి ఉమామహేశ్వర స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**- ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు**
**- ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం**

**బనగానపల్లె, జూలై 13 ప్రభాతవార్త:** మండలంలోని ఎర్రమల కొండల్లో వెలసిన శ్రీ యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, దేవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, లోకనాథ్ శర్మలు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాగంటి ఆలయ మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, అన్నవరం మాజీ సర్పంచ్ సాయినాథ్ రెడ్డి, పుల్లారెడ్డి,



ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకులపాడులో.. వరుణయాగం

**: వరుణ యాగంలో పాల్గొన్న.. మాజీ ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులు..**



**వెల్దుర్తి, జులై 13, ప్రభాతవార్త :** మండలంలోని చెరుకులపాడు గ్రామ శివాలయంలో సోమవారం కంగాటి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు, రైతుల సమక్షంలో వేద పండితుల మంత్రాల నడుమ వరుణయాగ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కుటుంబ సభ్యులకు కలిసి హాజరయ్యారు. రైతు సోదరులు, గ్రామం సుభిక్షంగా ఉండాలని, వర్షం కురవాలని ఈ యాగ మహోత్సవం చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు. ఆ పరమశివుడు కరుణించి గంగమ్మను వర్షం రూపంలో పంపాలని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ కుమార్ రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, కంగాటి వాసంతమ్మ, క్రిష్ణగిరి ఎంపీపీ కంగాటి వెంకటరామిరెడ్డి, బురుగల మాజీ సర్పంచ్ భువనేశ్వరమ్మ, కంగాటి వంశీధర్ రెడ్డి, కల్లమడి సురేంద్ర దంపతులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# నూతన డ్రైనేజీ పనులకు భూమి పూజ : మంత్రి ఎన్ఎండి ఫరూక్..

**నంద్యాల జూలై 13 ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాల పట్టణ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ఈ క్రమంలో, నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లో నూతన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ అభివృద్ధి



కార్యక్రమాల్లో భాగంగా నంద్యాల ఒకటో వార్డు పరిధిలోని పివి నగర్ నందు ఉన్న స్వర్గదామం సమీపంలో మరియు 21వ వార్డులో నూతన డ్రైనేజీల నిర్మాణానికి సుమారు రూ. 50 లక్షల రూపాయల నిధులను కేటాం ఌం చారు. భూమి పూజ అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ మరియు పట్టణ పరిశుభ్రత దృష్ట్యా ఈ డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం నాణ్యమైన పనులను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, మధుసూదన్ , పిచికే సుమలత, పబ్బతి వేణు, గురు ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నంద్యాల నవ నిర్మాణ సమితి ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సారు.. కారు.. శుభ్రం మాత్రం అటెండర్..!

**: సార్ తీరుపై స్థానికులు ఆగ్రహం**
**: అటెండర్ ఆ లేక కార్ డ్రైవర్ ఆ ?**
**: ఏ డి ఏ కార్యాలయంలో వింత ఘటన**
**: ఏడిఏ కార్ అద్దాలు తుడుస్తున్న అటెండర్**

**ఆదోని రూరల్, జులై 13,ప్రభాత వార్త :** అది ఒక ప్రభుత్వ కార్యాలయం నిత్యం రైతులు వచ్చే కార్యాలయం... వివిధ పనుల నిమిత్తం ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు మరియు వామ పక్ష నాయకులు ఆ కార్యాలయానికి వస్తుంటారు. సోమవారం సాయంత్రం ఏ డి ఏ కార్యాలయం ముందు సార్ కారు తుడుస్తూ అటెండర్ దృశ్యం మీడియా కంటపడ్డాడు.. ఆయన ప్రభుత్వ కార్యాలయంలో మాత్రమే అటెండర్ గా విధులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ మన ఏ డి ఏ సర్



మాత్రం సొంత పనులకు ఉపయోగిస్తున్న తీరును పలువురు విమర్శిస్తున్నారు.. ఎంత పెద్ద సార్ అయినా కార్యాలయం వరకు మాత్రమే పనులు చేయించుకోవాలే గాని ఇలా పబ్లిక్ చూస్తున్న సొంత పనులకు ప్రభుత్వ అధికారులను వాడుకోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆ సారు అటెండరా లేక కారు డ్రైవర్ ఆ అన్న అనుమానం కూడా వ్యక్తం అవుతుంది. ఏ డి ఏ కార్ అద్దాలు తుడుస్తున్న అటెండర్ ను అక్కడే ఉన్నా విలేకరి సెల్ ఫోన్ లో బంధించడంతో అప్రమత్తమైన ఏడిఏ వెంటనే ఆయనను అక్కడనుండి పో అని ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యల కోసం పని చేయాల్సి ఉన్నప్పటికీ ఇలా సొంత పనులు కోసం వినియోగించడం తీరు మాత్రం విమర్శలకు లేవలెత్తింది. ఇదే కార్యాలయంలోనే కాకుండా చాలా కార్యాలయాల్లో ఇదే పరిస్థితి నెలకొందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఏడిఏ తీరు పత్రికల్లో రావడం విశేషం... ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు ఇలాంటివి జరగకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# కోడుమూరు హంద్రీ నదికి చేరిన.. జీడీపీ నీరు

**- తీరిన ప్రజల దాహ ం**
**- కాల్వలను పర్యవేక్షిస్తున్న టీడీపీ శ్రేణులు**

**కోడుమూరు, జులై 13, ప్రభాతవార్త ః** వర్షాబావ పరిస్థితుల మూలంగా తలెత్తిన అంతటా తాగు నీటి సమస్యలు జటిలమయ్యాయి. ఈ విషయంపై కూటమి నేతలు స్పందించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు అవకాశాలున్న నీటి వనరులను సద్వినియోగం చేసుకునేందుకు టీడీపీ నేతలు అటువైపు అడుగులు వేశారు. ఇందులో భాగమే జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ డి.విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు శాసన బొగ్గుల దస్తగిరిలు ప్రత్యేక చొరవ చూపి గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి హంద్రీ కోడుమూరు హంద్రీ నదికి నీటి మళ్లింపుకు చర్యలు తీసుకోవడంతో ఇక్కడి ప్రజలంతా హర్షించారు. జీడీపీ పరిధిలోని సిద్ధవాగు నుంచి నీటి మళ్లింపుపై ప్రతి రోజు స్థానిక టీడీపీ నాయకులంతా కాల్వలపై పర్యవేక్షిస్తూ నీటి మళ్లింపుపై డేగ కన్ను వేస్తూ నీటి సరఫరాలో ఎలాంటి జల చౌర్యం తలెత్తకుండా ఇటు నీటి పారుదల అధికారులతో పాటు, కోడుమూరు పంచాయతీ అధికారులను



పరుగులు పట్టిస్తున్నారు. ఇందులో భాగమే సోమవారం కోడుమూరు టీడీపీ నాయకులు జీడీపీ కాల్వలను సందర్శించారు. ఈ నీటిని మరి కొన్ని రోజుల వరకు నీటి మళ్లింపు చేయడంతో పాటు నీదీ తీర ప్రాంతాల వాసులకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చేస్తామని టీడీపీ శ్రేణులు తెలిపారు. తమ నేతల చొరవ వల్ల కోడుమూరు మేజర గ్రామ పంచాయతీ ప్రజల దాహార్తిని తీర్చినట్లు నాయకులు ప్రకటించారు. కోడుమూరు హంద్రీ నదికి చేరిన నీటిపై స్థానిక పంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇక్కడ పని చేసే వాటర్ సిబ్బందిపై కూడా అవసరమైన చర్యలు తీసుకొని ప్రజలకు తాగు నీటిని అందించాలని ఇక్కడి పంచాయతీ అధికారులను నాయకులు కోరారు. కాల్వల పర్యవేక్షణలో జీడీపీ ఎ.ఇ అలీ, పంచాయతీ కార్యదర్శి జమిలాభి, సురేష్, టీడీపీ నాయకులు మండల కన్వీనర్ అనుగొండ రామక్రిష్ణారెడ్డి, గంగాధర్ నాయుడు, ఎల్లప్ప నాయుడు, ఇ.రవీంద్ర గౌడ్, భాస్కర్‌లు ఉన్నారు.

# పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి డిపివో భాస్కర్..

**- సర్ ఓటర్ల జాబితాలో లోపాలు ఉండరాదు..**



**కోసిగి, జూలై 13, ప్రభాతవార్త :** గ్రామాల్లో పారిశుద్ధ్యంపై కార్యదర్శులు దృష్టి సారించి క్లాప్ మిత్రులతో నిరంతరం పనిచేయించాలని జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ అన్నారు..సోమవారం కోసిగిలోని మండల సమావేశ భవనంలో అన్ని పంచాయతీల కార్యదర్శులు, గ్రామాల ప్రత్యేకఅధికారులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా డిపివో భాస్కర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఇంటింటికితిరిగి తడి చెత్త, పొడిచెత్త గురించి వాకాబు చేయాలన్నారు.. ముఖ్యంగా ప్రభుత్వం నుండి ప్రజలకు వస్తున్న ఐవిఆర్ఎస్‌ఫోన్ కాల్స్ గురించి తెలియజేయాలన్నారు.. పారిశుద్ధ్యంపై క్లాప్ మిత్రులు పనిచేస్తున్నారా లేదా అనే అంశంపై ఫోన్ కాల్స్‌వస్తే వారికి 1 నొక్కాలని చెప్పాలన్నారు.. కాని ఈలాంటి అభిప్రాయం సరిగా లేకపోతే సంబందింత పిడివోలపై చర్యలుతీసుకుంటామన్నారు.. అనంతరం మండలంలో జరుగుతున్న సర్ ఓటర్ జాబితాపై క్షుణ్ణంగా పరిశీలించారు.. బిఎల్‌వోలతోమాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం 12 గంటల కల్లా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నమోదు ఆన్‌లైన్ ప్రక్రియపూర్తి చేయాలని సూచించారు..గ్రామసభ పెట్టి అందరికి తెలియజేసేలా చూడాలన్నారు.. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్, డిప్యూటి ఎంపిడీవో ఈశ్వరయ్య, మండల వ్యవసాయాధికారి వరప్రసాద్, పిడివోలు కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు..

# కొనసాగుతున్న ఎల్‌నానో పరస్థితులతో పంటలకు తీవ్రనష్టం

**- జిల్లాలో పెరుగుతున్న బెట్ట ప్రభావం**
**- యాజమాన్య పద్ధతులతో నష్టనివారణ**



**గోనెగండ్ల, జూలై,13,ప్రభాతవార్త :** జిల్లాలో ఎల్‌నినో ప్రభావం పెరగడంతో పంటలకు తీవ్రనష్టం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి.జిల్లా కృషివిజ్ఞాన కేంద్ర బనవాసి కార క్రమ సమన్వయ కర్త రాఘవేంద్రచౌదరి, ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ అన్నారు. సోమవారం గోనెగండ్ల మండలంలోని హెచ్ కైరవాడి సాగు చేసిన పంటలను వారు పరిశీలించారు. జిల్లా ఎల్‌నినో ప్రభావం పెరగడంతో పంటలు ఎండిపోతున్నాయి. వాటిని పరిశీలించి ఎల్‌నినో ప్రభావం నుంచి పంటలను రక్షించేందుకు శాస్త్రీయ, సూచనలు సలహాలు రైతులకు ఇచ్చేందుకు గ్రామంలోని పలు పంట పొలాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిలా ్లలో ఎక్కువ భాగం పత్తి పంటను రైతులు సాగు చేశారన్నారు. ప్రస్తుతం కొనసాగుతున బెట్ట పరస్థితుల కారణంగా పత్తి పంటలో పచ్చదోమ, తెల్లదోమ, పెనుబంక పురుగులు, తామర పురుగుల ఉదృతి పెరిగిందన్నారు. వీటి నివారణకు ప్రతి ఎకరంకు 10 పసుపు రంగు జిగురు ట్రాప్‌లు మరియూ 10 నీలిరంగు జిగురు ట్రాప్‌లు పంటకంటే సుమారు ఒక అడుగు ఎత్తులో అమర్చాలన్నారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం కారణంగా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీసు_ండటంతో మొక్కలోని తేమ వేగంగా ఆవిరైపోతుందన్నారు. ఈ కారణంగా మొక్క వాడిపోయి ఎదుగుదల నిలిచిపోతుందని తెలిపారు. ఈ సమస్యను అధికమించేందుకు గాను ఉదయం వేళ్లలో 19,19,19 నీటిలో కరిగే ఎరువులను 5 గ్రాములు ఒక లీటర్ నీటికి నానో యూరియాను 2-4 లీటర్ నీటిలో కలిపి ఆకులపై పిచికారి చేయాలని సూచించారు. అలాగే పూత దశలో ఉన్న పంటకు 13.0.45 5గ్రాములను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని ఈ కారణంగా మొక్కలు తాత్కాలికగా బెట్టను తట్టుకునే సామర్థ్యం వస్తుందని రైతులకు సూచించారు. అలాగే రసం పీల్చే పురుగుల నివారణకు 10,000 పీపీఎం వేపనూనె ఒక మీలీకు లీటర్ నీటిలో లేదా 1500 పీపీఎం వేపనూనె 5 మీలీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పురుగులు ఉదృతి ఎక్కువగా ఉన్నట్లైయితే డైపెన్టియూరాన్ 1.25 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. మందులను మార్చి మిర్చి ఉదయం, సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలని రైతులకు సూచించారు. రైతులు సమగ్ర పంట సంరక్షణ పద్దతులను పాటించాని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో హేమలత, రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.